సేటి దినపత్రిక
సూర్య
శనివారం 24
ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు

## తోక జాడిస్తే..
# తోలు తీస్తా

- మగాడైతే.. కార్యకర్తలను టచ్ చేసి చూడు
- అభ్యర్థులను నిర్ణయించేది జగనన్న మాత్రమే
- మైనార్టీలకు అవకాశం ఇవ్వకూడదా
- టిడిపి నేతలపై ఎమ్మెల్యే అనిల్ ఫైర్



**నెల్లూరు ,మేజర్ న్యూస్** కొందరు టిడిపి నాయకులు వైకాపా కార్యకర్తలకు ఫోన్ చేసి మీ అనిల్.. నరసరావుపేట వెళ్లాడు.. మిమ్మల్ని ఎవరు కాపాడుతారో చూస్తానంటూ బెదిరిస్తున్నారు.. ఇలాంటి వాళ్లకు చెబుతున్న మా కార్యకర్తల జోలికి వస్తే.. తోక జాడిస్తే.. తోలు, తాట తీస్తానని సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన నగరంలో పర్యటించారు. ఈ సందర్భంగా అనిల్ మీడియాతో మాట్లాడారు. నేను నరసరావుపేట లో ఉన్న.. ఇంకొక చోట ఉన్న నెల్లూరు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, వారికి అన్ని విధాల అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమే..చంద్రబాబు వైకాపా కార్యకర్తల అంతు చూడమని చెప్పాడని, కార్యకర్తలకు ఫోన్ చేసి కొందరు టిడిపి నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని దీనిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. మగాడు ఎవడైనా ఉంటే టచ్ చేసి చూడాలని అనిల్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. అలాగే వేమిరెడ్డి రాజీనామా పై అనిల్ సెటైర్లు వేశారు. నెల్లూరు సిటీ అభ్యర్థిగా సామాన్యులకు ఇవ్వడం నచ్చదా అంటూ ప్రశ్నించారు. డబ్బు ఉంటే మీ ఇంట్లో పెట్టుకోవాలని, జగనన్న నిర్ణయమే మాకు శిరోధార్యం అన్నారు. అభ్యర్థిని మార్చిన విషయం చెప్పలేదన్న కారణంగా పార్టీని మారడం సరికాదన్నారు. మైనార్టీలకు అవకాశం ఇవ్వకూడదా అంటూ అనిల్ ఆగ్రహం వ్యక్తం చేశారు

## గ్రూప్ 2 పరీక్షలకు
# పక్కాగా ఏర్పాట్లు



**నెల్లూరు, (కలెక్టరేట్ ) మేజర్ న్యూస్** జిల్లా వ్యాప్తంగా ఈనెల 25న జరగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు కలెక్టరేట్లో తిక్కన ప్రాంగణంలో గ్రూప్-2 పరీక్షలు నిర్వహణపై రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లతో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్ వికాస్, డిఆర్ఓ లవన్న, ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ బాబురావు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈనెల 25న

మిగతా 2లో

- పరీక్షా కేంద్రాల్లో అన్ని ముందస్తు చర్యలు
- ఏపీపీఎస్సీ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి
- అధికారులకు దిశా నిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్
- జిల్లాలో 80 కేంద్రాల్లో ఈనెల 25న పరీక్ష
- హాజరుకానున్న 23908 మంది అభ్యర్థులు
- విద్యార్థుల సందేహాల నివృత్తి కోసం కలెక్టరేట్లో 0861-2331261 కాల్ సెంటర్ ఏర్పాటు

## కార్యకర్తల ఆశీస్సులే
# తనకు శ్రీరామరక్ష



**ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనే**
**అధిష్టానాన్ని కలిసి శుభవార్తతో మీ ముందుకు వస్తా**
**కార్యకర్తలు మనోధర్యం కోల్పోకండి**
**మాజీ శాసనసభ్యులుబొల్లినేని వెంకట రామారావు**

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణం ఆల్ కేర్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారంమాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీవిస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ బొల్లినేని మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని నేనే : అధిష్టానాన్ని కలిసి శుభవార్తతో మీ ముందుకు వస్తా కార్యకర్తలు మనోధర్యం కోల్పోకండి,నిన్న గాకమొన్న వచ్చిన వారికి పార్టీలో

మిగతా 2లో

## మూడు విడతలుగా
# పొగాకు కొనుగోళ్లు



**-29 నుంచి తొలి విడత వేలం**
**-ఒంగోలు- 1, కొండేపి లలో ప్రారంభం**
**- రైతు, వ్యాపార ప్రతినిధులతో బోర్డు అధికారుల సమావేశంలో నిర్ణయం**

**మద్రిపాడు మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ పొగాకు కొనుగోలు మూడు విడతలుగా ప్రారంభం కానున్నాయి. తొలి దశ ఈ నెల 29న ఒంగోలు 1 కొండేపి కేంద్రాల్లో వేలం చేపట్టనున్నారు. అనంతరం దక్షిణాది కేంద్రాల్లో మూడు చోట్ల రెండో విడతగా, మిగిలిన దక్షిణాదిలోని ఐదింటితో పాటు ఉత్తరాది కేంద్రాల్లో మూడో విడతగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో జరిగిన

మిగతా 2లో

# కార్యకర్తల ఆశీస్సులే తనకు శ్రీరామరక్ష

సముచితస్థానమా, కార్యకర్తల ఆశీస్సులే తనకు శ్రీరామరక్ష ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా 2024 లో తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి గా తన పేరే అధిష్టానం నిర్ణయిస్తుందని, నియోజకవర్గం లొ 2011 అక్టోబర్లో తాను టిడిపి తీర్థం పుచ్చుకున్న అన్నారు. 2012 లో టిడిపి కష్టకాల సమయంలోబై ఎలక్షన్ సందర్భంగా తాను ఓడిపోతానని తెలిసి కూడా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బరిలో నిలబడ్డానన్నారు. తిరిగి 2014 లో భారీ మెజారిటీతో గెలిచాను అన్నారు.2019 లో ఉదయగిరి నియోజకవర్గంలో ఓడిపోయాను అన్నారు. రెండుసార్లు ఓటమిపాలై ఒక సారీ గెలిచిన తనను ఏనాడు రాష్ట్ర అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వ్యతిరేకించలేదన్నారు. తను శాసనసభ్యులుగా ఉన్న హాయంలో మూడు నేషనల్ హైవే రోడ్లు మంజూరు చేయించిన ఘనత తనకే దక్కిందన్నారు. అలాగే కామదేను ప్రాజెక్ట్ దక్కించుకొని ఆ ప్రాంత రైతుల హృదయాల్లో నిలిచాను అన్నారు.3600 కోట్ల నిధులు తీసుకొచ్చి ఉదయగిరి నియోజక వర్గాన్ని సుందరంగా తీర్చిదిద్దానన్నారు. 2019 లో టికెట్ వద్దని చెప్పినా చంద్రబాబు నన్ను వెన్ను తట్టి ప్రోత్సహించారన్నారు. కరోనా సమయంలో ఉదయగిరి కి రెండు లారీల బియ్యం తరలించి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశామన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలలో అభ్యర్థులను వెన్ను తట్టి ప్రోత్సహించానన్నారు. కేవలం ఒక్కఉదయగిరిలో మాత్రమే 4936 ఇండ్లు తిరిగి తెలుగుదేశం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆ ప్రాంత ప్రజలకు వివరించి తనను ఆశీర్వదించమని ఆ ప్రాంత ప్రజలను అడిగానన్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గ మొత్తం మండలాలలో బాబు షూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం అమోఘంగా నిర్వహించాను అన్నారు. ఇన్ని కార్యక్రమాలు చేసిన తనను కాదని వేరే వారికి టికెట్ ఇస్తున్నారు అంటే ఇదంతా కేవలం సోషల్ మీడియా ప్రచారం అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తన వెంటే ఉన్నారని, నమ్ముకున్న కార్యకర్తలను వమ్ము చేయనని సభ ముఖంగా తెలిపారు. నిన్నకాక మొన్న పార్టీలోకి వచ్చిన నాయకులు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం పరిచారు. కార్యకర్తలే తన బలమని ఇకమీదట అన్ని మండలాలలో కార్యకర్తలు గీసిన గీతను దాటనని తెలిపారు. 2012లో నాటిన మొక్కను నేను. అధినేత చంద్రబాబు గీసిన గీతను దాటను అంటూ 8 మండలాల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తలకు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చేంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో బొల్లినేని వెంకట రామారావు సరైన అభ్యర్థి అని ఆ దిశగా అధిష్టానం ఆలోచిస్తుందని ఆయన తెలిపినారు,కష్ట కాలంలో పార్టీని ఆదుకున్న నాయకుడు బొల్లినేని అని అటువంటి వారిని కాదని అధిష్టానం టికెట్ ఫిరాయించదన్నారు. రెండు పర్యాయములు ఓటమిపాలైన నాయకుడు, కష్టకాలంలో పార్టీని ఆదుకున్న నాయకుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల బలం నిండుగా ఉన్న నాయకుల్ని కాదని వేరే వారికి అవకాశం ఇస్తున్నారు అంటే కార్యకర్తలు ఎవరు నమ్మవద్దన్నారు. పార్టీ ఇన్చార్జి కి తెలియకుండా, ఆయన అనుమతి లేకుండా వేరే వారికి టికెట్ ఇచ్చే ఛాన్సే లేదన్నారు. ఈ కార్యక్రమం లొ నియోజకవర్గ పరిశీలకుడు వికాస్ హరికృష్ణ, ఎనిమిది మండలాల కన్వీనర్లు, మాజీ ఎంపీపీ, జడ్పీటీసీలు, బూత్ ఇన్చార్జులు, అధిక సంఖ్యలో ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షలకు పక్కాగా ఏర్పాట్లు

నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 23908 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు మొదలగు అన్ని వసతులు తప్పనిసరిగా ఉండేలా ముందుగా పరిశీలించాలని సూచించారు. సెల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్షా కేంద్రాలకు అనుమతించవద్దని, విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డును తప్పనిసరిగా పరిశీలించాలని, ఏపీపీఎస్సీ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని, ఈ సమయంలో పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ఏపీఎస్ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని చెప్పారు. పరీక్ష సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రూట్ ఆఫీసర్లు ఒక చెక్ లిస్ట్ తయారు చేసుకుని అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

గ్రూప్ 2 పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థుల సందేహాల కోసం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జెసి తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నచో 0861-2331261 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

ఈ సమావేశంలో రూట్ ఆఫీసర్లు, సమన్వయ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**కోట, మేజర్ న్యూస్** మాజీ మంత్రి అసెంబ్లీ టైగర్ నల్లపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చిరస్మరణీయుడని కోట మండల బిజెపి నాయకులు శుక్రవారం నల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి 30వ వర్ధంతి సందర్భంగా కోటలో శ్రీనివాసులు రెడ్డి విగ్రహం వద్ద భారతీయ జనతా పార్టీ నాయకులు విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కోట మండల బిజెపి అధ్యక్షుడు సారంగం రమేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఆయన చేసిన సేవలు మరువలేమన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి లెక్క కట్టలేను అన్నారు. అసెంబ్లీ చరిత్రలో ఉత్తమ శాసనసభ్యులుగా పేరుగాంచారన్నారు. గూడూరు నియోజకవర్గంలో పాఠశాలలు, రోడ్లు, వంతెనలు నిర్మించి, ఈ ప్రాంతానికి తెలుగు గంగ నీటిని తీసుకొచ్చిన గొప్ప మహనీయుడు శ్రీనివాసులు రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్తెన అంబరీష, సారంగం పరశురాం సాయి,సీనియర్ నాయకులు శరత్ చంద్ర రెడ్డి,మల్లికార్జున్, నంద, సానాతిసుదీర్,సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

# మూడు విడతలుగా పొగాకు కొనుగోళ్లు

సమావేశంలో నిర్ణయించారు. పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్ ఈడి శ్రీధర్ బాబు సెక్రటరీ వేణుగోపాల్ సమక్షంలో వ్యాపారులు రైతు ప్రతినిధులు సమావేశం జరిగింది. కర్ణాటకలో ప్రస్తుత సీజన్ కొనుగోళ్లు పూర్తికానున్నాయి. అలాగే మన రాష్ట్రంలో ప్రత్యేకించి దక్షిణాది లోని చాలా చోట్ల పొగాకు కాల్చు జరిగి గ్రేడింగ్ జరుగుతుంది. ఎండ తీవ్రత పెరుగుతున్న పరిస్థితుల్లో వెంటనే వేలం ప్రారంభించడం అవసరం అన్న అభిప్రాయం రైతు ప్రతినిధులు వ్యక్తం చేసినట్లు సమాచారం. అయితే వ్యాపార ప్రతినిధులు మాత్రం దాదాపు నాలుగు నెలల పాటు కర్ణాటక రాష్ట్రంలో వేలం ప్రక్రియ కొనసాగగా తమ సిబ్బందికి కొన్ని రోజులు విశ్రాంతి అవసరం కనుక రాష్ట్రంలో వచ్చే నెలలో కొనుగోలు ప్రారంభించాలని కోరినట్లు తెలిసింది. ఆయా అంశాలపై చర్చ అనంతరం మూడు విడతలగా వేలం ప్రారంభించాలని నిర్ణయించారు. గత ఏడాది ఫిబ్రవరి 24న తొలి విడత కొనుగోళ్లు ప్రారంభించి మార్చి 9న రెండో దశ మార్చి 23న తుది దశగా మూడు విడతల్లో చేపట్టారు.

**ప్రారంభ ధర రూ.250 ఉండాలి...**

రాష్ట్రంలో తొలి విడతగా ఒంగోలు-1, కొండేపి కేంద్రాల పరిధిలో ఈ నెల 29న కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. వచ్చేనెల 6న కందుకూరు- 1, 2, వెల్లంపల్లి కేంద్రాల్లోనూ, మూడో విడతగా మార్చి 14న దక్షిణాదిలోని మిగిలిన కేంద్రాలైన ఒంగోలు-2, టంగుటూరు, కనిగిరి, డిసిపల్లి, కలిగిరి,



పొదిలి లతోపాటు ఉత్తరాదిలోని ఐదు కేంద్రాల్లోనూ వేలం ప్రారంభించనున్నారు. ఈ ఏడాది పొగాకు సాగులో ఖర్చులు భారీగా పెరిగిన విషయాన్ని సమావేశంలో పలువురు రైతు ప్రతినిధులు బోర్డు అధికారులు వ్యాపారుల దృష్టికి తీసుకెళ్లారు. వాస్తవ ఉత్పత్తి ఖర్చులను పరిగణలోకి తీసుకొని ఆరంభం నుంచే సరైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసం ప్రారంభ ధర కిలోకు రూ. 250 లు ఇచ్చేలా చూడాలని కోరినట్లు సమాచారం. వేలం ప్రక్రియ ప్రారంభ సమయానికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

**- రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతల చెంతకే వ్యవసాయ సేవలు**

**- జిల్లాలో సంతృప్తికరంగా నాణ్యమైన ఎరువుల పంపిణీ**

**- జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి**

**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అన్ని రకాల వ్యవసాయ సేవలను రైతుల ముంగిటికే తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబు రెడ్డి మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల అండగా నిలవాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు, పురుగు మందులకు ఎటువంటి ఇబ్బంది



లేకుండా సంతృప్తిగా స్థాయిలో రైతులకు అందజేసినట్లు చెప్పారు. 25600 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎరువులను రైతులకు అందించామన్నారు. ఇటీవల సంబంధించిన మిచౌంగ్ తుఫాన్ తో పంట నష్టపోయిన రైతులకు వెంటనే 80 శాతం సబ్సిడీతో విత్తనాలను సరఫరా చేసి రైతులకు అండగా నిలిచినట్లు చెప్పారు. వ్యవసాయంతో పాటు పశుసంవర్ధక శాఖలో కూడా విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టి మనుషులతో పాటు పశువులకు కూడా అంబులెన్స్ ఏర్పాటు చేసిన ఘనత దేశ చరిత్రలో ఒక్క ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. అన్నదాతలందరూ ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి తప్పనిసరిగా చేసుకోవాలని, ఈ విషయం పై జిల్లాలోని రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి జిల్లాలో ఈ క్రాప్ బుకింగ్, ఈకెవైసి ప్రక్రియను నూటికి నూరు శాతం పూర్తి చేసి రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో తోటబడి, పొలంబడి కార్యక్రమాలు విస్తృతంగా జరుగుచున్నాయని, రైతులు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తొలుత వ్యవసాయ, అనుబంధ శాఖలైన ఉద్యాన శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, మైక్రో ఇరిగేషన్, మార్క్ ఫెడ్, పౌర సరపరాల శాఖ అధికారులు, ఆయా శాఖల ద్వారా రైతుల సంక్షేమానికి, అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాల వివరాలను, గత వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి వివరించారు. అనంతరం జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డం రెడ్డి నిరంజన్ బాబురెడ్డిని పలువురు రైతులు ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు కృష్ణారెడ్డి, హార్టికల్చర్ బోర్డు మెంబర్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎం.వి. సుబ్బారెడ్డి, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు, మత్స్య శాఖ జెడి నాగేశ్వరరావు, ఎల్.డి.ఎం టి. శ్రీకాంత్ ప్రదీప్ కుమార్, నాబార్డు డిడిఎం రవిసింగ్, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షలో రోగులకు వైద్యం



**దొరవారిసత్రం (సూర్య) మేజర్ న్యూస్ :-**మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పోలిరెడ్డి పాలెం లో శుక్రవారం గ్రామ సచివాలయ, వైద్య ఆరోగ్యశాఖ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. పోలిరెడ్డి పాలెం, గొల్లపాలెం, సూరపు అగ్రహారం గ్రామాల నుండి వచ్చిన రోగులకు బిపి, షుగర్, హిమోగ్లోబిన్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులనుఅందించారు. వీటితోపాటు సాధారణ వ్యాధులైన జ్వరం, గ్యాస్టిక్ ట్రబుల్, వంటి వాటికి చికిత్స పొందారు. అంతేకాకుండా అనేకులు కంటి చూపు లోపాల పరీక్షలు చేయించుకున్నారు. చూపులో లోపం ఉన్నవారికి అద్దాలను సిఫారస్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు స్టీఫెన్ నవీన్, తరుణ్ కుమార్, ఆప్తమాలజిస్ట్ లలిత్ కుమార్, సిహెచ్ఓ సంపూర్ణమ్మ, హెల్త్ సూపర్వైజర్ గోపి కిరణ్, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశ కార్యకర్తలతో పాటు, గ్రామ సచివాలయ కార్యదర్శి మునికృష్ణ, మండల ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ వాసు దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 26 న మందకృష్ణ మాదిగ కావలి పర్యటన జయప్రదంచెయ్యండి.

### -పందిటి అంబేద్కర్ మాదిగ



**వింజమూరు మేజర్ న్యూస్** స్థానిక రోడ్డు భవనాల శాఖ కార్యాలయంలో ఎంఎస్పీ, మండల ఇన్చార్జ్ జి ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం ఎమ్మార్పిస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఈ నెల 26వ తేదీ కావలిలోని గోపాల కృష్ణ కల్యాణ మండపంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ వీహెచ్పీఎస్, మరియు అనుబంధ సంఘాల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయుకులు పందిటి అంబేద్కర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సింహాద్రి మాదిగ పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సుప్రీం కోర్ట్ లో జరిగిన ఎస్సీ వర్గీకరణ తుది దశకు చేరుకోవడంతో 30 సంవత్సరాల ఉద్యమ కాగడలకు ఒక రూపం వచ్చిందని,ఆయన పేర్కొన్నారు. కావునా జిల్లాలోని అన్ని మండలాల ప్రజలు ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలనీ,పల్లె పల్లె నుండి యువత తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయుకులు వై. రమణయ్య, ఎంఎస్పీ దుత్తులూరు మండల కన్వీనర్ బర్రె. అర్జున్,కె రాఘవేంద్ర, ఎం. సుధాకర్,ఎం. అనోక్, కిషోర్,పవన్,ధనరాజ్, మోహన్, శ్రీకాంత్,వెంగలరావు. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేకపాటి పరామర్శ





**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట లోని ఠాగూర్ రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ వెంకట రమణారెడ్డి, ఉపాధ్యాయులు సి హెచ్ మోహన్ రెడ్డి ల తండ్రిగారు చిట్టమూరు దశరథరామిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శుక్రవారం ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి రమణారెడ్డి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు. సంతాపం సానుభూతి తెలిపారు. అలాగే ఏ ఎస్ పేట మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొల్లా సుబ్రహ్మణ్యం కుటుంబాన్ని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆర్యవైశ్య సంఘ వైసిపి నాయకులు ఏ ఎస్ పేట పంచాయతీ వార్డు సభ్యులు కొల్లా వెంకటేశ్వర్లు ను పరామర్శించారు. సంతాపం ,సానుభూతి తెలియజేశారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళ పల్లి రాజేశ్వరమ్మ, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సంధాని భాష, మాజీ ఎంపీటీసీ షబ్బీర్ భాష, పి ముజీర్, జాకీర్, పఠాన్ ఖాదర్ ,గోసల శ్రీనివాసులు రెడ్డి,పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాకర్ల సురేష్ ను సన్మానించిన...వెలుగోటి

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులోని స్కిల్ డెవలప్మెంట్ కేంద్ర పరిశీలనకు వచ్చిన కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ ను తన ఇంటికి ఆహ్వానించి శాలువా తో చిరు సన్మానం చేసిన కలిగిరి ఈవో పిఆర్టి మరియు సచివాలయం కార్యదర్శి వెలుగోటి మధుఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం లో 8 మండలాల్లో ఏ పేదవాడికైనా కష్టం వచ్చినప్పుడు నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆదుకుంటున్న త్యాగశీలి అని కొనియాడారు నిరంతరం పేదవాని ఆకలి తీరుస్తూ ఏదైనా కష్టం వస్తే నేనున్నానంటూ సాయం చేస్తూ ఆదుకుంటున్న దయా మూర్తి అని ఆయన అన్నారు ఇలాంటివారు ఎక్కడో కొందరు ఉంటారని ఆ కొందరిలో కాకర్ల ఒకరని ఆయన సేవలను కొనియాడారు



# మూడో రోజు కొనసాగిన ఆమరణ నిరాహార దీక్ష.

### సిపిఎం పార్టీ మద్దతు .

**ముత్తుకూరు, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్)** మూడవ రోజైన శుక్రవారం కూడా ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల సంఘం ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమం కొనసాగింది. ఆ సంఘం అధ్యక్షులు గోవిందు చేపట్టిన ఈ దీక్షకు ఇప్పటికే జనసేన పార్టీ మద్దతు ప్రకటించగా తదుపరి సిపిఎం పార్టీ నాయకత్వం సంఘీభావం తెలిపింది. ఆ పార్టీ నాయకులు అంకయ్య, రాధయ్య , పది కార్యకర్తలు ఈ నిరాహార దీక్ష శిబిరం వద్దకు వచ్చి గోవిందను కలిసి మద్దతు తెలియజేసినారు. కృష్ణపట్నం పోర్టు యాజమాన్యం నిర్వాసిత గ్రామాలకు నెరవేర్చవలసిన హామీలను వెంటనే అమలు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం డిమాండ్ చేసిన పద్యంలో పది డిమాండ్లను పరిష్కారం చేయాలంటూ సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. గోవిందు దీక్ష ఆందోళన కాకముందే ప్రభుత్వం స్పందించాలన్నారు.



పరిస్థితి చేజారిపోతే ఉద్యమం మరోలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రాలు బాధ్యతగా నిర్వహించాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి ప్రాజెక్టు పరిది లోని అంగన్వాడీ కార్యక్తలు కేంద్రాలను బాధ్యతగా నిర్వహించాలని సీడీపీవో పచ్చవలావణ్య పేర్కొన్నారు. ఆమె శుక్రవారం పట్టణంలోని స్త్రీశక్తి భవ సంలో ప్రాజెక్టు స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యకర్తలు యాప్లల్లో సమగ్రసమాచారం అప్లోడ్ చేయాలన్నారు. పౌష్టికాహారం కేంద్రపరిధిలోని లబ్దిదారులకు సక్రమంగా అందించాల న్నారు. నెలసరినివేదికలు సకాలంలో కార్యాలయంలో అందజేయాలన్నారు. సెలవు అవసరమైతే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. కేంద్రాలు సక్రమంగా నిర్వహించి మంచి పేరు తేవా లన్నారు. ఈసమావేశంలో పర్యవేక్షకులు కళావతి, తేజస్విని,షాను, రత్న తదితరులుఆల్గొన్నారు.

## సమర్దవంతంగా విధులు నిర్వర్తించాలి.



**ఉదయగిరిమేజర్ న్యూస్.**మండలంలోని బీఎల్వోలు (బూత్ స్థాయి అధికారులు) సమర్ధవంతంగా విధులు నిర్వర్తిం చాలని సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నెహ్రుబాబు పేర్కొన్నారు. ఆయన తన కార్యాల యంలో బీఎల్వోలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్వోలు ఎన్నకల కమీషన్ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలన్నారు. వారికి కేటా యించిన పోలింగ్ కేంద్రాలపరిధిలో అందుబాటులోవుం డాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటి నుండే వసతులను చూసుకుంటుండాలన్నారు. వారి పరిధిలో 18ఏళ్లు నిండిన వారిని గుర్తించి ఓటునమోదు చేయించాలన్నారు. ఓటరు జాబితాను అందుబాటులో వుంచుకోవాలన్నారు.

## వైసీపీ నేతల శుభాకాంక్షలతో ఒట్టూరు కిషోర్ యాదవ్ జన్మదిన వేడుకలు.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టురు కిషోర్ యాదవ్ జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు మరియు కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. నాయకులకు తలలో నాలుకలా కార్యకర్తలకు అవసరమైన సమయంలో ఆపద్బాంధవునిలా మన్ననలు పొందిన యంగ్ అండ్ డైనమిక్ మరియు డేర్ అండ్..డాష్ లీడర్..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శి ఓట్టురు కిషోర్ యాదవ్ జన్మదినం సందర్భంగా నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు నల్లరెడ్డి చంద్ర మౌళి రెడ్డి,ఆర్కాట్ శాంతకుమార్ మొదలగువారు శాలువాలు కప్పి,పూలమాలవేసి బాణా సంచాలు కాల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని,నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో కలకలాడుతూ జీవించాలని, కిషోర్ యాదవ్ మరెన్నో ఉన్నత పదవులను అధిష్టించాలని వారు ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కిలివేటిని కలిసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు



**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య గారి మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలియజేసిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ఆయనతోపాటు పలువురు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను పరామర్శించారు

## కిలివేటి కుటుంబాన్ని పరామర్శించిన మేయర్ స్రవంతి జయ వర్ధన్.





**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ మృతి చెందిన విషయము తెలిసిందే. శుక్రవారం నెల్లూరు జిల్లా మే స్రవంతి జయ వర్ధన్ తడ మండలం కదులూరు గ్రామంలోని శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య నివాసానికి చేరుకొని కిలివేటి మస్తానమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేసినారు. అలాగే ఆ భగవంతుడు కిలివేటి మస్తానమ్మ కు శాంతి చేకూరాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో కొద్దిసేపు తల్లి మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకుని ఆయనకు కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు

# ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సేవకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

### రాష్ట్రంలో అవినీతి,అక్రమాలు,ఇసుక,గ్రావెల్ అక్రమ తరలిస్తున్న వైనం

### మేనకూరులో బిజెపి ప్రజా పోరు కార్యక్రమంలోబొల్లకాయల విజయభాస్కర్

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య (మేజర్ న్యూస్)**

నాయుడుపేట మండలంలోని మేనకూరులో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి,అక్రమాలు,ఇసుక,గ్రావెల్ అక్రమ తరలిస్తున్న వైనాన్ని వివరించారు.అలాగనే కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా పేర్లు మార్చి చెప్పుకోవడం,మాటలకే పరిమితమైన హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.పేద ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న సేవకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని కొనియాడారు. ప్రధాని



మోడీ ఆశయాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ రంగినేని కృష్ణయ్య,ప్రజాపోరు సూళ్లూరుపేట అసెంబ్లీ కన్వీనర్ బొల్లకాయల విజయభాస్కర్,బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి ఆశా చెంచు కిష్టయ్య, నంది మండలం చంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుట్టు సూరిబాబు, పుట్టు వీరయ్య, కోకన్వీనర్ మురళి పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి




**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాబోవు సార్వత్రిక ఎన్నికల ప్రతిష్ట నిర్వహణకు తీసుకోవలసిన చర్యలను గురించి, నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన రెడ్డి బూత్ లెవెల్ అధికారులతో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, పోలింగ్ కేంద్రాల యందు పోలింగ్ కేంద్రాల నంబరు బూతులు అధికారుల, సెక్టార్ అధికారుల, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మొదలగు



ఎన్నికల అధికారుల వివరములను పోలింగ్ కేంద్రాల యందు ఏర్పాటు చేయించారు. పోలింగ్ జరుగుతేది నా ఓటర్లకు మరియు పోలింగ్ నిర్వహణకు వచ్చు అధికారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పనకు తీసుకోవాల్సిన చర్యల గురించి సూచనలిస్తూ ఆదేశాలు నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఎం. జనార్ధన రెడ్డి జారీ చేశారు.

# ఘనంగా వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ జన్మదిన వేడుకలు




### అందరి వాడికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ



తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పలువురు వైసిపి నేతలు కిషోర్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి పంచిపెట్టారు. మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు నల్లారెడ్డి చంద్రమౌళి రెడ్డి, ఆర్కాట్ శాంత కుమార్ లు ఒట్టూరు కిషోర్ యాదవ్కు శాలువాలు కప్పి పూలమాలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒట్టూరు కిషోర్ యాదవ్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన మరెన్నో ఉన్నత పదవులు ఆకాంక్షించాలని కోరారు.

# వేమిరెడ్డిని కలిసిన వేనాటి

**దొరవారిసత్రం,(సూర్య )మేజర్ న్యూస్ :-** నెల్లూరు జిల్లా రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ప్రధాన నాయకునిగా కొనసాగి నేడు పార్టీని వీడిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి గౌరవ పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందించారు. ఇరువురు మాట మంతి గా పలు విషయాలను చర్చించుకున్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను



కలుస్తుండడంతో, తెలుగుదేశం పార్టీలో రాబోవు ఎన్నికల వేళ కీలక పాత్ర పోషిస్తారని నమ్మకంతో పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారు. సతీష్ రెడ్డి వెంట సూళ్లూరుపేట మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు గుత్తా ప్రమీల, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి పలువురు నాయకులు ఉన్నారు

# నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయండి

## పోలింగ్ బూత్ ను పరిశీలించిన తహసిల్దార్



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 24,25 పోలింగ్ బూత్ ల ను శుక్రవారం తాసిల్దార్ సీతారత్నం పరిశీలించారు. ఈ సందర్భంగా బూతుల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ బూతుల పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఏ బూతుకు ఎంతమంది ఓటర్లు హాజరవుతారు అన్న అంశాలపై ఆరా తీశారు. ఆ రైతు సురేంద్ర కూడా ఉన్నారు.

## జన్నత్ హుస్సేన్ మృతికి పలువురి ప్రగాఢ సంతాపం

**ఉదయగిరిమేజర్ న్యూస్.** నెల్లూరు జిల్లా కలెక్టర్గా పనిచేసిన జన్నత్ హుస్సేన్ మృతిపట్ల జిల్లావక్ఫ్బోర్డు డైరెక్టర్ గడియాల్చి ఎస్దానీ, ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తూజా హుస్సేన్, జడ్పీ కో-ఆప్షన్సభ్యులు గాజుల. తాజూద్దీన్లు శుక్రవారం ఒక ప్రకటనలో తమ ప్రగాడ సానుభూతి తెలిపారు. జిల్లాలెక్టర్ ఎంతో నిజాయితీగా పనిచేసి మంచి పేరుతెచ్చుకున్నారన్నారు. ఎంతోమంది ఉర్దూ నిరుద్యోగులకు ఉద్యోగ అవ కాశాలు కల్పించిన ఘనత ఆయనదేనన్నారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వద్ద ముఖ్య కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వాని కిఎంతో మంచి పేరు తెచ్చార న్నారు. ఆయన మృతి జిల్లాకు తీరనిలోటన్నారు.

## కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు వృత్తి విద్య నైపుణ్య శిక్షణ



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో కాకర్ల ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఉదయగిరి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు శ్రీ కాకర్ల సురేష్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ సమీపంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య విద్య శిక్షణ కేంద్రం నందు మహిళలు తమ స్వయం శక్తితో అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సు మరియు బ్యూటీషియన్ కోర్సులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. ఈ వృత్తి విద్య శిక్షణ తరగతులను పూర్తి చేసుకున్న మహిళలకు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రములు అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ వృత్తి విద్యా నైపుణ్య శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో అంచలంచెలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు శిక్షణ పొందిన మహిళలు ఉన్నారు

## రూరల్ ఆర్యవైశ్య సంఘం..

**పొదలకూరు మేజర్ న్యూస్..** ఈనెల 25వ తేదీన ఆదివారం పట్టణంలోని బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణమండపంలో జరగనున్న నెల్లూరు జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మెంటా వీరబ్రహ్మం గుప్తా కోరారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి సభాధ్యక్షులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మొగళ్ళూరు వెంకట శేషయ్య, ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు వ్యవహరిస్తారన్నారు. పదిన్నర గంటలకు జ్యోతి ప్రజ్వలన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు వారిచే జరుగుతుందన్నారు .ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, ప్రధాన కార్యదర్శి చందా వెంకటస్వామి, వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ , రూరల్ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి తెలన్నాకుల ఆదినారాయణ, రూరల్ ఆర్యవైశ్య యుజన విభాగమ అధ్యక్షులు రాజ సురేంద్ర ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు .ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి.ప్రకాష్ రావు, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, మహాసభ కోశాధికారి శ్రీనివాస్ , మహాసభ చీఫ్ ఆర్గనైజర్ కోట గురుబ్రహ్మం ,తిరువీధి రాధాకృష్ణయ్య, మహాసభ కార్యవర్గ సభ్యులు వేణుగోపాలరావు, ఉపాధ్యక్షులు బొంతల వెంకటేశ్వర్లు, జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్ శంకర్ ,యువజన సంఘం అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ ,మహిళా అధ్యక్షురాలు కొప్పరావురి. రజిని పాల్గొంటారన్నారు. త్వరలో పొదలకూరు లో



జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు .ఈ ప్రమాణ స్వీకారం తర్వాత అతి త్వరలో జిల్లా రూరల్ ఆర్యవైశ్య యువజన సంఘం ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు .జిల్లాలోని నలుమూలలా నుంచి ఆర్యవైశ్య సోదరులందరూ ఆర్యవైశ్యలు పండుగలాగా జరుపుకునే ఈ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు చిట్లూరు వెంకట సుబ్రహ్మణ్యం, రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా సురేంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తన్నీరు సురేష్ బాబు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మీరా మధు , మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పైడా కామేశ్వరరావు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ బ్రహ్మయ్య, రూరల్ ఆర్యవైశ్య సంఘం వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాకాడు, కోట మండలాల్లో సెబ్ సి ఐ మెరుపు దాడులు

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు మండల పరిధిలోని సిద్దిగుంటపాలెంలో రొయ్యలు గుంటల వద్ద శుక్రవారం నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా సెబ్ సీఐ శ్రీనివాసులు దాడీ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పేకాట ఆడుతున్నారని పక్కా సమాచారంతో రావడంతోతమ సిబ్బందితో వెళ్లి దాడి చేసి నలుగురిని అదులోకి తీసుకోవడం జరిగిందన్నారు.వారి వద్ద నుంచి 7000/- రూపాయలు నగదు, 4 సెల్ ఫోన్లు, హొండా డ్రీమ్ బైకు స్వాధీనం చేసుకోవడం జరిగిందని శ్రీనివాసులు తెలిపారు.

**10 మద్యం అక్రమ బాటిల్ పట్టివేత**

వాకాడు సెబ్ పరిధి లోని కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామంలో శుక్రవారం మట్టిగుంట వెంకటసుబ్బయ్య వద్ద 10 మద్యం బాటిలను



స్వాధీనపరుచుకున్నట్లు వాకాడు సెబ్ సి ఐ శ్రీనివాసులు తెలిపారు.ఇరువురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రవి, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, కృష్ణ తదితరులు ఉన్నారు.

# తాళ్లపూడిలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు.

**ముత్తుకూరు ఫిబ్రవరి 23( మేజర్ న్యూస్)** మత్స్యకళాశాలా ఆధ్వర్యంలో వారం రోజులు పాటు జరిగే ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ను ఉపయోగించుకోవాలని మత్స్యకళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ బాలసుబ్రమనియన్ కోరారు. తాళ్ళపూడి గ్రామంలో మత్స్యకాశాల ఆధ్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంపు ను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఫిషరీ కాలేజ్ సిబ్బంది మాట్లాడుతూసామాజిక సేవలో విద్యార్థులను భాగస్వామ్యులుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. నేషనల్ సర్వీస్ స్కీం క్యాంపు లో అవగాహనా సదస్సులు,పరిసరాల పరిశుభ్రత,ఆక్వా కల్చర్ పై అవగాహనా,హెల్త్ క్యాంప్,మొక్కలు నాటడం, ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్



ధనపాల్....మెడికల్ ఆఫీసర్ చందన ప్రియా,ప్రోగ్రాం ఆఫీసర్లు త్రివేణి,ఆర్ శ్రీ విద్య,గ్రామ ఉపసర్పంచ్ గోపాల్, కాలేజి అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేకపాటినిమర్యాదపూర్వకంగాకలిసిన..

## వైసిపి ఆర్యవైశ్య నాయకులు. అనుమాల శెట్టి రామారావు..

## ఆర్యవైశ్య నాయకులు రమేష్ బాబు...

## ముస్లిం మైనార్టీ నాయకులు. ఎస్.కె జహంగీర్..

**సంగం.(మేజర్ న్యూస్.)** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ని సంగం మండల వైసిపి, ఆర్యవైశ్య నాయకులు అనుమాల శెట్టి రామారావు, రమేష్ బాబు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్. కె. జహంగీర్, పలువురు ముఖ్య నాయకుల తో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల కేంద్రమైన



సంగం తుంగ దయాకర్ రెడ్డి కళ్యాణ్ మండపానికి ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి రాకను తెలుసుకొని ఆయనకు సాలువ కప్పి సంఘీభావం తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని , మంత్రి పదవి రావడానికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను ఆదుకుంది నారాయణే

**- దుల్హన్ పథకం రద్దు చేసిన ఘనత వైసీపీదే**

**- గత ఐదేళ్లుగా అభివృద్ధి శూన్యం**

**- ఒక్క ఛాన్స్ ఇచ్చి మోసపోయాం...ఈ సారి మోసపోం**

**- మాజీ మంత్రి డాక్టర్ నారాయణ సతీమణి.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు అండగా నిలిచింది మాజీ మంత్రి పొంగూరు నారాయణేనని ఆయన సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. బాబు షూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె నెల్లూరు నగరం 39వ డివిజన్ లోని మూలాపేట తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా రమాదేవికి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రమాదేవి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలతో కలిసి డివిజన్‌లోని ప్రతీ ఇంటికెళ్లి రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి,నారాయణను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. ఇందుకు వెంటనే స్పందించి ప్రజలు అమ్మ 2019లో ఒక్క ఛాన్స్ అని మోస పోయాం, ఈ సారి అలాంటి తప్పు చేయమని,ఖచ్చితంగా మా నారాయణ సార్‌ని గెలిపించుకొని తీరుతామని రమాదేవికి కొండంత భరోసా ఇస్తున్నారు. అనంతరం పొంగూరు రమాదేవి మీడియాతో మాట్లాడారు,ప్రతీ డివిజన్‌లో అనూహ్య స్పందన లభిస్తోందని తెలిపారు. గతంలో మాజీ మంత్రి నారాయణ మైనార్టీల కోసం స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పించే వారన్నారు. అదే విధంగా ముస్లిం సోదరుల కోసం రంజాన్ తోఫా, దుల్హన్ పథకం వంటి వాటిని తీసుకువచ్చారని తెలిపారు. టీడీపీ హయాంలో దుల్హన్ పథకంతో రూ. 1 లక్ష ఇచ్చేవారని దాంతో పెళ్లి చేసుకునేవారని చెప్పారు. ఈ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడంతో మైనార్టీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. 2014 నుంచి 2019 వరకు నారాయణ చేసిన అభివృద్ధేనని.. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. 2024లో టీడీపీ గెలుపు ఖాయమని,నారాయణ రాగానే,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు నగరంగా తీర్చిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఒక్క ఛాన్స్ తో తామంతా మోస పోయామని,ఈ సారి ఆ తప్పు చేయమని మా నారాయణ సార్ ని గెలిపించుకొని,మా నెల్లూరుని అభివృద్ధి చేసుకుంటామని ప్రజలే రమాదేవికి హామీ ఇస్తుండడంతో ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, 39వ డివిజన్ అధ్యక్షుడు అన్నంగి ప్రసాద్,జనరల్ సెక్రటరీ సుజనా,యూనిట్ ఇంచార్జ్ గోపిక,పిట్ల సాయి,బూత్ కన్వీనర్ బాల్కిస, పావని రెడ్డి, కళ్యాణి ..టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అరాచక పాలనకు రోజులు దగ్గరపడ్డాయి : నెలవల



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** అరాచక పాలనను బంగాళాఖాతంలో కలిపేదానికి రోజులు దగ్గర పడ్డాయని సూళ్లూరుపేట నియోజకవర్గటిడిపి ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. మండలంలోని కానూరు అరుంధతి వాడలో మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జర్నలిస్టుపై దాడులు, దళితులపై దాడులు , ఇసుక గ్రావెల్ మాఫియా ఎక్కువ అవుతున్నాయని వారు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్మించి మోసం చేశారని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సబ్ ప్లాన్ నిధులు కూడ ప్రక్కదోవ పట్టించ్చారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రములో సుభిక్షమైన పరిపాలన రావాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందని వారు తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి, అవధానం సుధీర్, దామెర ప్రసాద్ నాయుడు, ఎంపల్లి వెంకటేశ్వర్లు నెలవల ప్రసాద్ , నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షులు గోపాలకృష్ణ , మండల ఐటీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ద్వారా సేవలను విస్తరిస్తాం

**రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్**

**క్లబ్ సెక్రెటరీ జలీల్ అహ్మద్**



**కోట, మేజర్ న్యూస్** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందించే సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామ్ యాదవ్, సెక్రటరీ జలీల్ అహ్మద్ పేర్కొన్నారు. కోట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. క్లబ్ ద్వారా 70 వేలు రూపాయల విలువచేసే స్కూల్ బల్లలను అందజేశారు. ఈ సందర్భంగా శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ సమాజసేవే లక్ష్యంగా రోటరీ క్లబ్ సేవలు అందిస్తుందని , మున్ముందు మరెన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జడ్పీ బాలుర బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక నగదు ,షీల్డ్ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు షేక్ మొబిన్ భాష ,షేక్ సంసుద్దీన్ తీగల సురేష్ బాబు ,కొకర్ల మధు యాదవ్, నెల్లూరు మోహన్ రెడ్డి ,అద్దంకివంశి, శుభాన్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర కల్పించాలి

**గూడూరు,మేజర్ న్యూస్** గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద శుక్రవారం కేంద్ర బిజెపిమొండి వైఖరికి నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమం లో భాగంగా రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రైతు సంఘం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గూడూరు డివిజన్ రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర కోసం దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటం తీవ్ర స్థాయిలో జరుగుతూ ఉన్నదని,తెలిపారు. పంజాబ్ లో జరిగిన పోలీస్ కాల్పుల్లో 21 సంవత్సరాల యువరైతు శుభకరన్ సింగ్ చనిపోవడం బాధాకరం అన్నారు. దీనికి ముందు 70 సంవత్సరాల కలిగిన ఒక రైతు గుండెపోటుతో మరణించడం జరిగిందన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందన్నారు. గూడూరు సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి రమణయ్య మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లిస్తామని, కేసులు ఎత్తివేస్తామని ఇచ్చిన అనేక హామీలు ఉల్లంఘించడం జరిగిందని పేర్కొన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం క్రూరత్వంగా వ్యవహరించి ఒక యువ రైతును బలి తీసుకోవ
డానికి కారణం అయిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని, ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

పట్టణ కార్యదర్శి ఎస్. సురేష్ మాట్లాడుతూ రైతాంగానికి కనీస మద్దతు ధర చట్టం కోసం రైతాంగం చేస్తున్న పోరాటంపై హర్యానాలోని బి.జె.పి. ప్రభుత్వం రైతులపై దాడులు జరపడం నిరసిస్తూ సి.ఐ.టి.యు తీవ్రంగా ఖండిస్తూ రైతులకు సంపూర్ణ మద్దతు సంఘీభావాన్ని ప్రకటించడం జరిగింది. సీనియర్ నాయకులు టి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బి.జె.పి. ప్రభుత్వం రైతుల ఉద్యమం పై ఉక్కు పాదం మోపడం అమానుషమని, ఈ ఘటనను, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, మున్సిపల్ సంఘం పట్టణ నాయకులు బి.రమేష్ ధారా కోటేశ్వరరావు, బి. చంద్రయ్య ,అర్.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వి ఎస్ యూ లో ప్రశాంతంగా ముగిసిన బిఏ ఎల్.ఎల్.బి పరీక్షలు.

**నెల్లూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** కాకుటూరు వద్ద ఉన్న వి ఎస్ యూ ప్రాంగణం లోని వర్సిటీ కళాశాలలో శుక్రవారం ఉదయం జరిగిన బి.ఏ ఎల్ ఎల్ బి ఐదవ సంవత్సరం ఏడవ సెమిస్టర్ పరీక్షలు కి 84 మంది గైడ్ హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఐదవ సంవత్సరం 9వ సెమిస్టర్ పరీక్షలకు గైడ్ హాజరైన విద్యార్థులు 75 మంది హాజరయ్యారు.ఇప్పటివరకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశా మన్నారు. పరీక్షలను వర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. విజయానంద్ కుమార్ బాబు, డాక్టర్ కోట నీలమణికంఠ పర్యవేక్షణలో జరిగాయి.

## వైసీపీ నుంచి నుండి టీడీపీ కి చేరికలు.



**బోగోలు మేజర్ న్యూస్:–** బోగోలు మండలం వైసీపీ పార్టీ నుండి టీడీపీ పార్టీలోకి చేరికలు బోగోలు మండలం ఎస్ జివి కండ్రిక మాజీ సర్పంచ్ దేవదానం, స్వర్ణ శ్రీనివాసులు, వంగల్లు మాల్యాద్రి, గంపా ఏడుకొండలు వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరికి కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కావ్య క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కావ్య క్రిష్ణారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోడూరు వెంకటేశ్వర రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ యర్రం వెంకటేశ్వర్లు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్ బాబు, వల్లెపు ఏడుకొండలు, గంపా కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి జడ్పీ సీఈఓ కన్నమనాయుడు



**వాకాడు మేజర్ న్యూస్**వాకాడు మండలంలో రానున్న వేసవిని దృష్టిలో ప్రజలకు ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా పరిషత్ సీకిఈ కన్నమనాయుడు అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాకాడు స్వర్ణముఖి ఖ్యారేజ్ –సమీపంలో ఉన్న సీపీడబ్ల్యూ స్కీమును, వాకాడు బీపీ కాలబడి నక్షిత ముదినీటి పథకాన్నిఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాకాడు, కోట, చిట్టమూరు మండలాల్లో ప్రతి ఇక్కరికి త్రాగునీరు అందించే దిశగా వాటర్ స్క్రీవ సిద్ధం చేయాలన్నారు. అలాగే కొన్ని చోట్ల వాటర్ స్కీములు పరిసర ప్రాంతాలు ఆపరిశుభ్రంగా ఉన్నాయని మండిపడ్డారు. వాటిని వెంటనే తొలగించి మరమ్మత్తులు చేయించాలన్నారు.. వాటర్ స్కీముల వద్ద ఉన్న సిబ్బందికి అవసరమైన వసతి ఏర్పాటు చేయాలన్నారు. తీర ప్రాంత గ్రామాలకు వెళ్ళే వాటర్ స్కీవబల మోటార్లు కొన్ని మరమ్మత్తుకు గురై ఉన్నాయని తన దృష్టి రావడం జరిగిందన్నారు. వెంటనే వాటిని బాగు చేయించి సరఫరాను కొనసాగించాలన్నారు. దీనిపై సీపీడ బ్లూ స్క్రీముల కాంట్రాక్టర్లు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈయన వెంకు ఎలపీకి ఓ తోట గోపీనాద్ అబ్యూస్ డి ఈ నందకుమార్, ఏఈఉన్నారు.

# ముస్లిం మత పెద్దలతో ఎమ్మెల్యే రామిరెడ్డి నివా నివాసములో ఆత్మీయ సమావేశం.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో శుక్రవారం శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గృహంలో ముస్లిం మత పెద్దలతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మూడోసారి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించాలని, అలాగే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అనంతరం షాదీమంజల్ మరమ్మత్తులకు ఐదు లక్షల రూపాయల ను మత పెద్దలకు అందజేశారు. షాది మంజల్ నూతన భవనం మరలా మన అందరి ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్మాణం చేపడతానని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. ముసునూరు ఆటోనగర్ మసీదు నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళాన్ని ముస్లిం పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత పెద్దలు ముస్లిం ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జామియా మసీదు ప్రార్ధనలో పాల్గొన్న కావ్య కృష్ణారెడ్డి.కావలి

కావలి మేజర్ న్యూస్: పట్టణంలో స్థానిక రైల్వే లో ఉన్న జామియా మసీదులో శుక్రవారం ప్రార్థనలో కావలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు అనంతరం జామియా మసీదుకు ఐదు లక్షల విరాళాన్ని ప్రకటించారు.కావలి ఎమ్మెల్యేగా కృష్ణారెడ్డి విజయం సాధించాలని "దువ్వ" చేశారు. అనంతరం కావ్యక్షిత రెడ్డి మాట్లాడుతూ, ముస్లింలు అంటే నాకు ప్రత్యేకమైన గౌరవం, అభిమానం ఉందని కులాలు, మతాలకు, అతీతంగా ప్రశాంతంగా ఉండే ప్రాంతం కావలి అనితెలిపారు. రాజకీయంగా ఒక వ్యక్తిని మీలోనే ఏర్పాటు చేసుకొని వారి వద్దనే మీ సమస్యలు అయ్యేలా చూసుకోవాలని నా కోరిక అని తెలిపారు. మనోభావాలు దెబ్బ తినకుండా రాజకీయ చైతన్య కల్పించి మిమ్మల్ని ఉన్నత స్థితికి తీసుకొస్తానని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ,ముస్లింలకుమరో స్మశాన వాటికకు 10 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఉర్దూ, అరబిక్ పాఠశాల, ఒక కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. షాదీమంజిల్ పనులు కూడా పూర్తి చేసి అందరికీ ఉపయోగపడే విధంగా తీసుకువస్తానని తెలిపారు. అలాగే



ముస్లి0ల కు ప్రభుత్వం తరఫున రావలసిన పథకాలు వచ్చేలా చేస్తామని తెలిపారు.ఒక అవకాశం ఇచ్చి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని, అందర్నీ కోరారు. అనంతరం ముస్లిం పెద్దలు మీకు అండగా మేము ఉంటాము మిమ్మల్ని ఎమ్మెల్యేగా, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా గెలిపిస్తామని వారు తెలిపారు.

# మత్తు పదార్థాలను విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసిన పోలీసులు.

కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో గంజాయి మత్తు టాబ్లెట్ విక్రయిస్తున్న ముఠాను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు లోకి వెళితే కావలి ముసునూరు అడ్రస్ తో వెంగళరావు నగర్ లో కాపురం ఉంటున్న శ్రాని రబ్బానీఅనే వ్యక్తి ఒరిస్సా నుంచి గంజాయిని మరియు ఇతర మత్తు పదార్థాలు తీసుకువస్తూ వ్యాపారం చేస్తున్నారు అని కావలి డిఎస్పి వెంకటరమణ తమ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. కావలి ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ కు అందిన సమాచారం మేరకు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారని విషయం తెలుసుకొని వారి ఇంటి మీద రైట్ చేయగా అక్కడ కొన్ని మత్తు పదార్థాలు, గంజాయి సేవిస్తున్న కొంతమందిని అదుపులోకి తీసుకున్నట్లు వారిని విచారించగా అసలు విషయంచెప్పారని వారి దగ్గర ఉన్న గంజాయిని ,మత్తు పదార్థాలులను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ పంపించడం జరిగిందని, డిఎస్పి తెలిపారు. చాకచక్యంగా ఈ ఆపరేషన్ లో యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుకుండా కొంతమేరకు అరికట్టిన ఒకటో పట్టణ సిఐ రాజేష్ కు డిఎస్పి అభినందనలు తెలిపారు.



# చేనేత హస్తకళ మేళ ప్రదర్శన.

నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్: నెల్లూరు నగరంలోని శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణమండపం లో చేనేత హస్తకళ మేళ ప్రదర్శన, అమ్మకాలు జరుగుచున్నవి. ఈ సందర్భంగా చేనేత హస్తకళ ఆర్గనైజర్ హుస్సేన్ మాట్లాడుతూ పోచంపల్లి, మంగళగిరి, వెంకటగిరి, చీరాల శారీస్, డ్రెస్ మెటీరియల్స్, ఉప్పాడ, నారాయణపేట్, గద్వాల్, ధర్మవరం, కలంకారి, మాధవరం పట్టు శారీస్, టాప్స్, టవల్స్, కొండపల్లి ఏటికొప్పాక చెక్క బొమ్మలు, బ్లాక్ మెటల్, వైట్ మెటల్, వెండి, ఇత్తడి పూజా వస్తువులు మొదలగు చేనేత వస్తు అమ్మకాలు జరుగుతున్నాయని తెలియజేశారు. ఈ చేనేత హస్తకళ ప్రదర్శన 04-03-2024 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సింహపురి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.



## వైభవంగా శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి కుమార్తె వినీత నలుగు కార్యక్రమం - ఆశీర్వదించిన నేదురుమల్లి





రాపూరు, మేజర్ న్యూస్ రాపూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శ్రీకి రెడ్డి శశిధర్ రెడ్డి రెండవ కుమార్తె వినీత నలుగు కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. శుక్రవారం రాపూరు లోని శ్రీ రెడ్డి నివాసంలో జరిగిన ఈ మహోత్సవానికి తిరుపతి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. నిండు మనసుతో వినీత ను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శశిధర్ రెడ్డి బంధువులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దంపతులకు వివాహ శుభాకాంక్షలు తెలిపిన రాజ్యసభ సభ్యులు.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో ఆర్యవైశ్య ప్రముఖులు బిజెపి నాయకులు చలవది వెంకటేశ్వరరావు కుమారుడు ఆదిత్య వైష్ణవ్- ధరణి లక్ష్మీల వివాహ సందర్భంగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బి.ఆర్ మస్తాన్రావు వారి నివాసానికి వెళ్లి నూతన వధూవరులను పుష్పగుచ్ఛమిచ్చి వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోండి




నెల్లూరు,మేజర్న్యూస్: జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి వారి సూచనల మేరకు 117 నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఈ.ఆర్.ఓ / కమిషనర్ వారి ఆదేశాల మేరకు నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటరు నమోదు అవగాహన ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. అర్హులైన ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ అవగాహనా ర్యాలీలో ఎన్నికల సూపర్వైజర్ లు, బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.